A1TV NEWS
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంచిక :01 సంపుటి : 57 శనివారం - 26-ఆగస్ట్ - 2023 పేజీలు 4. వేల :4 /

గిరిజనులకు ప్రపంచంతో పోటీపడే విద్యావకాశాలు.. - సీఎం జగన్.

-ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన వర్సిటీకి కేంద్ర మంత్రితో కలిసి శంకుస్థాపన చేసిన సీఎం జగన్

-సాలూరులో రూ.834 కోట్లతో 561.88 ఎకరాల్లో వర్సిటీ ఏర్పాటు -ఈ వర్సిటీతో గిరిపుత్రుల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు

-నాలుగేళ్ల మన పాలనలో విద్య వైద్యానికే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం.. సీఎం జగన్

2

ఆంధ్ర ప్రగతి విజయనగరం ఆగస్టు 25:
“గిరిజనుల మిత్రుడిగా, పక్షపాతిగా కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం సాలూరులో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. గిరిపుత్రుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఈ విశ్వ విద్యాలయం రూపుదిద్దుకుంటుంది..గిరిజన ప్రాంతానికి ఈ నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగింది,ఒక్క గిరిజన ప్రాంతంలోనే రెండు మెడికల్ కాలేజీలు, ఒక ట్రైబల్ యూనివర్సిటీ, ఒక ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజీ కనిపిస్తున్నాయి. నాడు– నేడుతో విప్లవాత్మక మార్పుతో గిరిజన విద్యకు కని, విని ఎరుగని రీతిలో మీ బిడ్డ ప్రభుత్వం అడుగులు పడుతున్నాయి”– సీఎం జగన్సాలూరులో ప్రతిష్టాత్మక కేంద్రీయ గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం జగన్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. దశాబ్దాలుగా వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి, ఎందరో గిరిజనుల జీవితాల్లో విద్యా కాంతులు వెలిగేలా సీఎం జగన్ ప్రత్యేక చొరవతో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటవుతుంది. సాలూరులో మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో సుమారు రూ.834 కోట్లతో, 561.88 ఎకరాల్లో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయానికి కేంద్రమంత్రి ప్రధాన్, సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. అంతకుముందు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ లేఅవుట్ నమూనాను పరిశీలించారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ గిరిజన విశ్వ విద్యాలయం గిరిజన ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలనే సత్సంకల్పంతో దత్తిరాజేరు మండలం మర్రివలసలో, మెంటాడ మండలం చినమేడపల్లి పరిధిలో భూసేకరణ, ప్రభుత్వ భూమి కేటాయించడంతో పాటు, ఇప్పటికే ఆయా గ్రామాల్లో యూనివర్సిటీకి భూములిచ్చిన రైతులకు రూ.25.90 కోట్ల పరిహారం అందిచామని, వర్సిటీలో మౌలిక వసతుల కల్పనకు మరో రూ. 28.49 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. విశాఖపట్నం%--%రాయగడ జాతీయ రహదారికి సమీపంలో, భోగపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి, విజయనగరం, గజపతినగరం, బొబ్బిలి రైల్వే స్టేషన్లకు అందుబాటులో ఉండేలా స్థలాన్ని ఎంపిక చేసినట్లు వివరించారు.

ఇతర దేశాలకు కావాల్సిన మామిడి రకాలు మన వద్దే పెంచే అవకాశం ఉంది

-: నారా లోకేశ్

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర ఉమ్మడి కృష్ణా జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా లోకేశ్ నూజివీడు మామిడి రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు.లోకేశ్ మాట్లాడుతూ, టీడీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఆధునిక మామిడి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని, రాష్ట్రంలో కొత్త మామిడి రకాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇతర దేశాలకు కావాల్సిన మామిడి రకాలు మన వద్దే పెంచే అవకాశం ఉందని లోకేశ్ తెలిపారు. తాము వచ్చాక మామిడి రైతులకు తోడ్పాటు అందించేలా పల్పింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. నూజివీడులోని మామిడి పరిశోధన కేంద్రాన్ని బలోపేతం చేస్తామని, మామిడి జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. మామిడి అమ్మకానికి మార్కెట్ ను లింక్ చేస్తామని, పెద్ద సంస్థలతో ఒప్పందం చేసుకుని రైతుకు లబ్ది చేకూరేలా చూస్తామని లోకేశ్ వివరించారు. మామిడి బోర్డు ఏర్పాటుపై పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.టీడీపీ అధికారంలోకి వచ్చాక నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల విక్రయ కంపెనీలపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

వాన్‌పిక్ కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

వాన్‌పిక్ కేసులో ఏపీ ప్రభుత్వానికి భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. శుక్రవారం వాన్‌పిక్ భూములకు సంబంధించి జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. ఆస్తుల అటాచ్‌మెంట్‌కు సంబంధించి గతంలో వాన్‌పిక్‌కు అనుకూలంగా ఏపీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను ఈడీ... సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపి, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. తదుపరి విచారణ, ఉత్తర్వులు ఇచ్చే వరకు స్టేటస్ కో అమలు చేయాలని ఆదేశించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలిచ్చింది.

రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఎన్టీఆర్ వంద రూపాయిల నాణెం విడుదల.

-ఎన్టీఆర్ నాణెం విడుదల కార్యక్రమంలో పాల్గొనను్న చంద్రబాబు

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 25:
విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆగస్ట్ 28వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఎన్టీఆర్ వంద రూపాయిల నాణాన్ని విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులందరు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని ఇప్పటికే ఆయన కుటుంబ సభ్యులకు కేంద్ర ప్రభుత్వం ఆహ్వానాలు పంపింది. అలాగే ఎన్టీఆర్‌తో పరిచయం ఉన్న పలువురు ప్రముఖులను సైతం ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుమారులు, కుమార్తెలతోపాటు వారి కుటుంబ సభ్యులు హాజరు కానున్నారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్‌లు కూడా హాజరవుతారని చెబుతున్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఎన్టీఆర్ నాణెన్ని ముద్రించింది. 44 మిల్లీ మీటర్ల చుట్టుకొలతతో ఉండే ఈ వంద రూపాయిల నాణేన్ని 50 శాతం వెండి, 40 శాతం రాగి తోతయారుచేశారు.



అక్కడ టీడీపీ డిపాజిట్ గల్లంతవడం ఖాయం!

- విజయసాయిరెడ్డి

టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పర్యటించే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాదని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు.యువగళం, ప్రాజెక్టుల యాత్ర పేరుతో తండ్రీకొడుకులు తిరిగిన ప్రతి నియోజకవర్గంలోనూ టీడీపీకి డిపాజిట్ గల్లంతవడం ఖాయమని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు చీడపురుగులై, వీళ్ల నోటి దురుసుతనం, అరాచకాలు, హింసను రెచ్చగొట్టే ప్రయత్నాలను ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. బాకా మీడియా పబ్లిసిటీ తప్ప ప్రయోజనం లేదని తేలిపోయిందన్నారు. అంతకుముందు, నారా లోకేశ్‌ను ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు. మాట్లాడితే మా తాతగారు ఎన్టీఆర్... అదీ, ఇదీ అంటున్నావని, అసలు పాదయాత్ర ఒకచోట ముగిస్తే మరుసటిరోజు తెల్లారి మరోచోట నుంచి ఎలా మొదలెడుతున్నావో చెప్పాలని ట్వీట్‌లో ప్రశ్నించారు. నిద్దట్లో ఏమైనా నడిచే అలవాటు ఉందా? అని అడిగారు. భవిష్యత్తులో ఏమి చేస్తావో చెప్పలేవు... నోరు విప్పితే బనియన్లు, కట్ డ్రాయర్లంటావు... కనీసం ప్రజల సమస్యలైనా వినడం నేర్చుకో లోకేశ్ అని ఎద్దేవా చేశారు.

గద్దర్ భార్య విమలకు ప్రధాని మోదీ లేఖ

ప్రజా యుద్ధ నౌక, విప్లవ కవి గద్దర్ మృతిపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. గద్దర్ భార్య గుమ్మడి విమలకు ఈ రోజు ఆయన లేఖ రాశారు. గద్దర్ మృతి గురించి తెలిసి చాలా బాధపడ్డానని చెప్పారు. మీరు తీవ్ర దు:ఖంలో ఉన్న ఈ సమయంలో హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. గద్దర్ పాటలు సమాజంలోని బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సవాళ్లను, సమస్యలను ప్రతిబింబిస్తాయని ప్రధాని చెప్పారు. ఆయన రచనలు ప్రజలకు ఎంతో స్ఫూర్తిని అందించాయని వివరించారు. తెలంగాణ సంప్రదాయిక కళారూపాన్ని పునరుజ్జీవింపజేయడంలో గద్దర్ చేసిన కృషి ప్రజలకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటతో గద్దర్ కీలక పాత్ర పోషించారు. ఎన్నో పాటలతో ఉద్యమానికి ఊపిరిపోశారు. గుండె సంబంధిత చికిత్స కోసం ఆసుపత్రిలో చేరిన ఆయన ఈనెల 6న హఠాన్మరణం చెందారు. ఆయనకు యావత్ తెలంగాణ సమాజం కన్నీటితో నివాళులర్పించింది.

రాష్ట్రంలో జగన్ ఆరాచక పాలనకు

అంతం పలకాలి.

- ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు లేకుండా జగన్ సర్కార్ దోపిడీ చేస్తోంది- రాజ్యాంగ విలువలకు జగన్ సర్కార్ తూట్లు
- విలేకరిపై దాడిచేసి అతనిపైనే అక్రమ కేసులా
- ఈనాడు అధినేత రామోజీ రావుపై జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలను ఖండిస్తున్నాం
- చట్టాలపై జగన్ ప్రభుత్వానికి గౌరవం లేదు
- అయ్యా జగన్మోహన్ రెడ్డి రాయలసీమ కరువుపై దృష్టి పెట్టు
- నంద్యాల ఏపీయూడబ్ల్యూజే జిల్లా జర్నలిస్ట్ రిలే దీక్షలకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘీభావం

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు లేకుండా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దోపిడీ జరుగుతుందని , అది తప్పు అన్న ప్రతిపక్ష పార్టీలపై, మీడియాపై దాడులు, అక్రమ కేసులు పెడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో జగన్ ఆరాచక పాలనకు అంతం పలకాలనీ రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపు నిచ్చారు.

శుక్రవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు ఏపీయూడబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహానంది వార్త విలేకరి మధుపై దాడి చేసి, మళ్ళీ అతనిపై అక్రమ కేసు నమోదు చేయడాన్ని నిరసిస్తూ చేస్తున్న రిలే నిరాహార దీక్షకు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ విలువలకు జగన్ ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని, మహానంది మండలంలో అటవీ భూములను వై సి పి నాయకులు ఆక్రమిస్తే అది తప్పు అని మహానంది మండలవార్త విలేకరి మధు వార్త రాస్తే ప్రభుత్వం భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిజాన్ని ప్రజల ముందుంచిన విలేకరి మధుపై ఎమ్మెల్యే, అధికారుల సమక్షంలో వై సి పి నాయకులు దాడి చేయడం, మళ్ళీ విలేకరిపైనే అక్రమ కేసు పెట్టడం జగన్ ప్రభుత్వ ఆరాచకాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు.

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తుందని, చట్టాలపై అవగాహన గాని, గౌరవం గాని లేదని, ఇసుక, మట్టి, అటవీ , ఖనిజ సంపదను కొందరు వై సి పి ప్రజాప్రతినిధులు, నాయకులు అడ్డగోలుగా దోచుకుంటున్నారని, ముఠాలుగా ఏర్పడి ప్రభుత్వం, ప్రవేటు, అటవీ భూములు కబ్జా చేస్తున్నా రెవిన్యూ, అటవీ, పోలీస్ వ్యవస్థలు అడ్డుకోలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యకం చేశారు.

ఈ వై సి పి ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతున్న ఈనాడు అధినేత రామోజీరావు పైనే అక్రమ కేసులతో భయపెట్టాలని చూడడాన్ని ఖండిస్తున్నామని బైరెడ్డి అన్నారు.

అడ్డగోలుగా అక్రమ సంపాదన చేసేవారికే అధికార, ప్రతిపక్ష పార్టీలలో ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తున్నారని, భాద్యతగా ప్రజలకు సేవ చేసేవారికి అవకాశాలు కరువయ్యాయని, ప్రజలు మంచి రాజకీయ నాయకులను ఎమ్మెల్యే లుగా, ఎం పి లు గా ఎన్నుకున్నప్పుడే

ప్రజాస్వామ్యం నాలుగు కలాలు వర్ధిల్లుతుందని బైరెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

పాత్రికేయులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. పాత్రికేయులకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. అక్రమ కేసులపై హైకోర్టును విలేకరి మధు ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని బైరెడ్డి భరోసా ఇచ్చారు.

అయ్యా జగన్మోహన్ రెడ్డి నీ ప్రభుత్వాన్ని తప్పులుంటేనే వ్యతిరేకిస్తారు, తప్పులను కప్పి పుచ్చుకునేందుకు ఎదురు దాడి చేయడం కన్నా కరువుపై దృష్టిపెట్టు, విద్యుత్ కోతలు నివారించు, తాగేందుకు నీరు అందించు, కృష్ణానదిపై సంగమేశ్వరం వద్ద తీగల వంతెన బదులు బ్యారేజ్ కం బ్రిడ్జి నిర్మాణం కోసం, అప్పర్ భద్ర అక్రమ ప్రాజెక్టు, నవళి ప్రాజెక్టులను ఆపేందుకు కేంద్రంపై వత్తిడి పెంచాలని బైరెడ్డి సలహా ఇచ్చారు.

రాయలసీమలో కరువు ఛాయలు నెలకొన్నాయని ప్రభుత్వం మొద్దు నిద్రనుండి లేపి కరువు పరిష్కారం చూపేలా ప్రతి పాత్రికేయుడు తమ కలంతో ప్రచారం చేసి వత్తిడి పెంచి ప్రజల పక్షం ఉండాలని, రాయలసీమ రచ్చబండ 8 జిల్లాల్లో ఉధృతంగా చేస్తున్నామని, త్వరలో రాయలసీమ కరువు యాత్ర చేయబోతున్నామని రాయలసీమ స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ నియోజకవర్గం పాత్రికేయులు రిలే దీక్షలో పాల్గొనగా, ఏ పి యూ డబ్ల్యూ జె రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్, ప్రింట్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అధ్యక్షులు మధు, ఎల్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, పలువురు సీనియర్ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

గిరిజనులకు ప్రపంచంతో పోటీపడే విద్యావకాశాలు..

ఉత్తరాంధ్రకు కిరీటంగా సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ

కేంద్రీయ ట్రైబల్ యూనివర్సిటీ ఉత్తరాంధ్రకు కిరీటంగా నిలుస్తుందని, మన ప్రాంతం ఉన్నత చదువులకు నెలవుగా మారుతోందని సీఎం జగన్ పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వం విభజన హామీలో భాగమైన సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటును గాలికొదిలేస్తే, మన ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యంత అనుకూల పరిస్థితులు ఉండేలా విశాఖపట్నం-రాయగడ జాతీయ రహదారికి సమీపంలో, విశాఖ-హౌరా రైల్వేలైన్ లోని విజయనగరం, గజపతి నగరం, బొబ్బిలి రైల్వేస్టేషన్లకు అందుబాటులో ఉండేలా, భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకు సమీప ప్రాంతలో యూనివర్సిటీకి భూకేటాయింపులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే వర్సిటీకి అవసరమైన భూమి, విద్యుత్, నీటి సరఫరా మరియు రోడ్డు కనెక్టివిటీని సమకూర్చినట్లు వివరించారు. దీంతో పాటు వర్సిటీ నిర్మాణ పనులకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో ప్రస్తుతం పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఇంగ్లీష్, సోషియాలజీ, ట్రైబల్ స్టడీస్, బయోటెక్నాలజీ, కెమెస్ట్రీ, జర్నలిజం, ఎంబీఏ, ఎంఎస్ డబ్ల్యు, డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బోటనీ, కెమిస్ట్రీ, జియాలజీ, టూరిజమ్ అండ్ ట్రావెల్ మేనేజ్ మెంట్, బి.కామ్ లో ఒకేషనల్ తదితర 14 అకాడమిక్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని, స్కిల్ డెవలప్ మెంట్, ఒకేషనల్, జాబ్ ఓరియెంటెడ్ షార్ట్ టర్మ్ కోర్సులను యూనివర్సిటీ అందిస్తోందన్నారు. 2019 నుంచి విజయనగరం జిల్లా కొండకారకంలోని ఆంధ్రా యూనివర్సిటీ పీజీ పాత క్యాంపస్ భవనాల్లో నిర్వహిస్తున్న వర్సిటీలో 385 మంది విద్యార్థులు ఉన్నారు.

గిరిపుత్రుల జీవితాల్లో విద్యా కాంతులు

మన గిరిపుత్రులు రాబోయే రోజుల్లో ప్రపంచస్థాయిలో పోటీ పడే పరిస్థితి వస్తుందని సీఎం జగన్ తెలిపారు. గిరిజన ప్రాంతంలో ఈ నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి జరిగిందని ఈ ప్రాంతాంలో ఎటు చూసిన కొత్త కాలేజీలు, యూనివర్సిటీలు కనిపిస్తున్నాయని గిరిపుత్రుల జీవితాల్లో విద్యా కాంతులు వెలుగుతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ నాలుగేళ్ల మన పాలనలో వైద్యా, విద్యకి ప్రాధాన్యత ఇచ్చామని వాటికి సంబంధించి అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపట్టామని సీఎం జగన్ వివరించారు.

1.54 లక్షల మంది గిరిజనులకు 3.23 లక్షల ఎకరాల భూములు

వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన 50 నెలల్లో గిరిజన సంక్షేమం కోసం సమున్నత చర్యలు తీసుకుంటూ గిరిజన సంక్షేమం కోసం మన ప్రభుత్వం రూ. 16, 805.77 కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం జగన్ తెలిపారు. అర్హులైన ఎస్టీ కుటుంబాలకు 2 ఎకరాల భూమి అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం గిరి భూమి పోర్టల్ ద్వారా డిజిటలైజేషన్ చేసి 1.54 లక్షల మంది గిరిజనులకు 3.23 లక్షల ఎకరాలను అన్ని హక్కులతో కూడిన ఆర్ ఓ ఎఫ్ ఆర్ పత్రాలు పంపిణీ చేసినట్లు వివరించారు. 4.58 లక్షల మంది ఎస్టీ కుటుంబాలకు జులై, 2019 నుంచి రూ. 410.11 కోట్ల ఖర్చుతో నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు వివరించారు. పార్వతీపురం, పాడేరులో రూ.1000 కోట్లతో మెడికల్ కాలేజీలు, 300 మెడికల్ సీట్లతో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తెస్తూ.. గిరిజనుల ఆరోగ్య సమస్యలపై పరిశోధనలకు పెద్దపీట వస్తున్నట్లు సీఎం జగన్ పేర్కొన్నారు. ఉద్దానం కిడ్నీ వ్యాధిగ్రస్తుల కోసం పలాసలో రూ. 50 కోట్లతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కిడ్నీ రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ల నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. 105.32 ఎకరాల్లో రూ.153.85 కోట్లతో కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాల, 500 జనాభా ఉన్న ప్రతి తండా/ గూడెంను పంచాయతీగా వర్గీకరిస్తామన్న మాటను నిలుపుకుంటూ గిరిజన ప్రాంతాల్లో 165 గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసినట్లు సీఎం జగన్ వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని 497 సచివాలయాల్లో అన్ని ఉద్యోగాల్లో స్థానిక గిరిజనులకే 100 శాతం రిజర్వేషన్ కల్పించినట్లు సీఎం జగన్ పేర్కొన్నారు.

ఎస్వీ ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన అడిషనల్ ఎస్పీ .

అంధ్రప్రగతి నంద్యాల ఆగస్టు 25:

నంద్యాలపట్టణశివారులోని అయ్యాలూర్ చెక్ పోస్టు వద్ద ఎస్వీ రెస్టారెంట్ ను నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ జి.వెంకటరాముడు శుక్రవారంనాడు ప్రారంభించారు. జిల్లాలోనే అద్భుతమైన వంటకాలతో రుచికరమైన పరిశుభ్రమైన శ్రేష్టమైన శాకాహారం మరియు మాంసాహారంతో కుటుంబం సమేతంగా ఆరగించేందుకు పెద్ద పెద్ద పట్టణాలకు దీటుగా ఇంటి వంటకాలను మైమరిపించే ప్రత్యేకమైన వంటకాలతో ప్రజలకు అందుబాటులో ఉండేవిదంగా తీర్చిదిద్ది ప్రతి కుటుంబం ఇష్టపడే రుచులతో నంద్యాల జిల్లా ప్రజలకు ఆహ్వానం పలుకుతూ తింటే రుచికరమైన పరిశుభ్రమైన శ్రేష్టమైన వంటకాలను పరిచయం చేసేందుకు ఎస్.వి ఫామిలీ రెస్టారెంట్ ను సందర్శించాలని యజమానులు ప్రత్యేక ఆహ్వానం పలికారు.

సమస్యలను నేరుగా పరిష్కరించేందుకే..

జడ్చర్ల మున్సిపాలిటీ 3వ పర్యటనలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి .

సీసీ రోడ్లు, డ్రైనేజిలు, పార్కుల అభివృద్ధి కొరకు 25.00 కోట్లు మంజూరు.

జడ్చర్ల : వార్డుల్లో సమస్యలు నేరుగా పరిష్కరించెందుకే స్వయంగా వార్డులో తిరుతున్నానని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ 3వ వార్డు సరస్వతీ నగర్ కాలనీ, రాజీవ్ నగర్, సత్యనారాయణ స్వామి టెంపుల్ ఏరియా లో శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పర్యటించారు. ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడారు. కాలనీలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కొన్ని చోట్ల కావలసిన సీసీ రోడ్లు, డ్రైనేజి పనులను వెంటనే ప్రారంభించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ సిబ్బంది ప్రతిరోజూ చెత్త సేకరిస్తున్నారా, మిషన్ భగీరథ నీళ్లు వస్తున్నాయా అని కాలనీవాసులను ఆరా తీశారు.ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పార్కుల అభివృద్ధికి రూ.25.00 కోట్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 100% సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

గాజుల పల్లెలో పురుగుల మందు దుకాణాలు తనిఖీ.

-మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 25:
మహానంది మండలం గాజుల పల్లె గ్రామంలోని దీప్తి ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్, గఫారియా పెస్టిసైడ్స్ ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ శాఖ అధికారి బి. నాగేశ్వర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీ లో కొన్ని రసాయన పురుగుమందులకు సంబంధించి అనుమతులు లేనందున, ఒక్క లక్ష 11 వేల 245 రూపాయలు విలువ చేసే రసాయనిక పురుగు మందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేని ఎరువులు మరియు పురుగుమందులను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగినది. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు ఖచ్చితంగా బిల్లులు ఫారం లో ఇవ్వాలని అదేవిధంగా బిల్లులో రైతుల సంతకాలు తీసుకోవాలని డీలర్లను హెచ్చరించడం జరిగినది. అలాగే ఎరువుల కృత్రిమ కొరత సృష్టించి గరిష్ట చిల్లర ధర కంటే అధికముగా అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడమైనది. రైతులు ఎరువులు లేదా పురుగుమందులు తీసుకున్నప్పుడు తప్పకుండా బిల్లులో సంతకము చేసి బిల్లులు తప్పకుండా తీసుకోవాలని కోరడమైనది.

విధులకు హాజరుకాని వైద్య సిబ్బందిపై కలెక్టర్ అసంతృప్తి.

-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పనితీరును మెరుగుపరచుకోండి. -స్పందనకు సంబంధించిన రిజిస్టర్లు పక్కాగా నిర్వహించండి

-వైద్య సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

ఆంధ్రప్రగతి నంద్యాల, ఆగస్టు 25:
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది పనితీరు మెరుగుపరచుకొని రోగులకు క్రమశిక్షణతో మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ ఆదేశించారు. శుక్రవారం రుద్రవరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గ్రామ సచివాలయం–2 ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని హాజరు పట్టికను పరిశీలిస్తూ డాక్టర్ శ్రావణి, ఫార్మసిస్ట్ మహేశ్వరి ఇతర వైద్య సిబ్బంది గైరు హాజరవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ సంబంధిత వ్యక్తులకు షోకాజ్ నోటీసులు జారీ చేసి సంజాయిషీ సమర్పించాల్సిందిగా డీఎంహెచ్ఓ డా.వెంకటరమణను ఆదేశించారు. వైద్య విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న ఇద్దరు డాక్టర్లను సస్పెండ్ చేయాల్సిందిగా డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. మెటర్నిటీ రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్, తదితర రిజిస్టర్లను పరిశీలిస్తూ వైద్య సిబ్బంది విధుల పట్ల క్రమశిక్షణతో ఉండడం లేదని... ప్రాథమిక వైద్య కేంద్రాలను తనిఖీలు నిర్వహించి తగు ఆదేశాలు ఇవ్వాలని డిఎంహెచ్వో ను ఆదేశించారు.

అనంతరం గ్రామసచివాలయం–2 ను సందర్శించి గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై ఆరాతీస్తూ వాలంటీర్లను మోటివేట్ చేస్తూ పెండింగ్లో ఉన్న సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. నెలలో నాలుగు పర్యాయాలు సచివాలయాలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని ఎంపీడీవో, తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.

తదుపరి రుద్రవరం మండలంలోని చందలూరు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ విధానాన్ని కలెక్టర్ పరిశీలిస్తూ ఎంతమంది పేషెంట్లు రోజు వస్తున్నారని ఏఎన్ఎం, ఆశ వర్కర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లక్ష్యం మేరకు డెలివరీలు నిర్వహించాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

గంగుల అనుచరుడు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో టిడిపిలో చేరిక.

REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA

ఆంధ్రప్రగతి దొర్నిపాడు ఆగస్టు 25:
గంగుల కుటుంబానికి ప్రధాన అనుచరుడిగా ఎన్నో ఏళ్ల నుండి వారు ఏ పార్టీలో కొనసాగి తే వారి వెంటే ఉండే కిష్టిపాడు గ్రామానికి చెందిన గంగుల ప్రధాన అనుచరుడు వైసీపీ నాయకుడు నిమ్మకాయల వెంకటరామిరెడ్డి వైసీపీ పార్టీ వీడి త అనుచరులతో శుక్రవారం మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భూమా విఖ్యాత్ రెడ్డి,భార్గవ రాముడు ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ భూమా కుటుంబం ప్రజలకు అన్యాయము అక్రమాలు దౌర్జన్యాలు చేసి ఉంటే గంగుల కుటుంబానికి అనుచరులుగా ఉండేవారు మా మీద నమ్మకంతో ఈనాడు తెలుగుదేశం పార్టీలో చేరినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు పార్టీలో చేరిన చేరకపోయినా ఎవరికి అన్యాయం చేసే కుటుంబం మాది కాదన్నారు పార్టీలో చేరిన వెంకటరామిరెడ్డి వర్గానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు అనంతరం వైసిపి నుండి టిడిపిలో చేరిన వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో సరైన గుర్తింపు లేకపోవడం వల్ల తెలుగుదేశం పార్టీ యొక్క విధి విధానాలు నచ్చి భూమా కుటుంబం పైన ఉన్న అభిమానంతో చంద్రబాబు పాలన మళ్లీ రావాలని కోరుకుంటూ తన అనుచరులతో పార్టీల చేయడం జరిగిందన్నారు టిడిపి పార్టీలో వెంకటేశ్వర్ రెడ్డి గుర్రన్న చాంద్బాషా నాగార్జున రెడ్డి శివరాం రెడ్డి ఏసు పాదం పుల్లన్న నాగేంద్ర రహీం కొప్పు భాషతో పాటు మరికొన్ని కుటుంబాలు వైసిపి కార్యకర్తలు పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు

- :ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్

2023.08.25 11:31

గద్వాల:–
మద్యం సేవించి వాహానాలను నడపడం వల్ల అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాలలో ప్రతిరోజు ఒకరు చనిపోవడం, కనీసం ముగ్గురు గాయలపాలై అంగవైకల్యం చెందుతున్నారని గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ కే. సృజన ఆదేశాల మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో వివిధ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహానాలు నడుపుతూ పట్టుబడిన 18 మందికి ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ మరియు రోడ్డు ప్రమాదాల వీడియోలను చూపించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ మాట్లాడుతూ...ఎక్కువ మోతాదులో మద్యం సేవిస్తే శిక్ష సైతం ఎక్కువగానే ఉంటుందని, ప్రమాదాలకు కారణమవుతున్న విషయాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కౌన్సిలింగ్ ప్రారంభించడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహానాలు నడిపే వారి సంఖ్యను క్రమంగా తగ్గించడం, రోడ్డు ప్రమాదాలను నివారించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో రోజుకు ఒక వ్యక్తి చనిపోతున్నాడని, అలాగే రోజుకు ఇద్దరు రోడ్డు ప్రమాదాల వల్ల పూర్తిగా అంగవైకల్యానికి గురవుతున్నారని, దీని కారణంగా రోజుకు మూడు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సేవించడం తప్పు కాదని, అదే సమయంలో మద్యం సేవించి వాహానాలు నడపడం నేరమని చెప్పారు. మద్యం సేవింవి వాహానాలు నడపడం వల్ల చిన్న, చిన్న తప్పులకు జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. అనంతరం మద్యం సేవించి వాహానాలు ఎట్టి పరిస్థితులలో నడపమని, హెల్మెట్, బెల్ట్ ధరించడం, మైనర్లకు వాహానాలు ఇవ్వమని, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. సరైన అవగాహన లేకపోవడం, చిన్న చిన్న తప్పుల కారణంగా పెద్ద సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న పరిస్థితిని అర్థం చేసుకోవాలని, రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబంది పాల్గొన్నారు.

గిరిజన పక్షపాతి సీఎం జగన్.

-రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్

-ఏపీ గిరిజనుల చిరకాల కల సాకారం..

-ఏపీలో గిరిజన కేంద్ర విశ్వవిద్యాలయం నిర్మాణం అద్భుతం..

-థాంక్యూ సీఎం సార్ అంటూ ఎస్వీ యూనివర్సిటీ ం

గిరిజన విద్యార్థులు నినాదాలు, మిఠాయిలు తినిపించి సంబరాలు

-సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్

ఆంధ్ర ప్రగతి తిరుపతి ఆగస్టు 25:.
రాష్ట్రంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణం గిరిజనులకు శుభ సూచకమని, ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనుల పక్షపాతిగా నిలిచారని ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ ప్రధాన ముఖద్వారం ముందున్న అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి గిరిజన విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పాల్గొని విద్యార్థులతో కలిసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వడిత్యా శంకర్ నాయక్ మాట్లాడుతూపార్వతీపురం మన్యం జిల్లాలోని చినమేడలపల్లి వద్ద కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధా

మహానందిలో వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం.

ఆంధ్రప్రగతి మహానందిఆగస్టు25:
మహానంది క్షేత్రంలో శుక్రవారం వైభవంగా సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. దాత సహకారంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. శాస్త్ర యుక్తంగా వేదమంత్రోచరణాలు మంగళ వాయిద్యాల మధ్య ఆలయ చైర్మన్ మహేశ్వర్ రెడ్డి దంపతులతో పాటు ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఆలయ పాలకమండలి సభ్యులు పూజా కార్యక్రమంలో ప్రారంభంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు స్వామి అమ్మవార్లను దర్శించుకుని సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్నారు. వేద పండితులు రవిశంకర్ అవధాని నాగేశ్వర శర్మ శాంతారాంభట్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు.



ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 25:.
శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలో కరివేన గ్రామం లో, ఉండడానికి ఇల్లు లేదు. తినడానికి తిండి లేదు. అలాంటి సమయంలో సామేలు సుజాతకు జన్మించిన మారుడు పేరు వినయ్, ఇతని వయసు ఆరేళ్లు, రక్త కణాలు తక్కువైనయి ఈ చిన్న అబ్బాయి పరిస్థితి చాలా దారుణంగా ఉంది. చనిపోయే సిద్ధి లో ఉన్నాడు, తల్లిదండ్రులకు తినడానికి తిండి లేదు, చెయ్యాడందే డొక్క నిండదు అలాంటి పరిస్థితి వీళ్లది., అలాంటి సమయంలో ఈ చిన్న పిల్లవాడికి రక్త కణాలు జాండీస్ అన్ని రోగాలు ఈ పిల్లవాడికి వ్యాపించిన, ఈ అబ్బాయిని బతికించుకోవాలని. డాక్టర్లు కాడికి ఇసుక వెళ్తే లక్షలు ఖర్చు తయారీ చెప్పున్నారు, అందుకే, పేద కుటుంబం పై దయవుంచి అధికార పార్టీ ఎమ్మెల్యే శిల్ప చక్రపాణి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఎంపీటీసీలు సర్పంచులు రాజకీయ నాయకులు ఉద్యోగస్తులు సామాన్యమైన కార్యకర్తలు మీ వంతు సహాయంగా మీకు తోచింది చిన్నపిల్లవాడికి ఫోన్ పే ద్వారా ఏసి మానవత్వం చాటుకోవాలని, అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ కోరుకుంటున్నాను. ఒకరికి సహాయం చేస్తే మన కుటుంబాల గాని సహాయం చేస్తారు సార్, మానవత్వం చాటుకుంటారని కోరుకుంటున్నాను.
9390072276, ఈ నంబర్ ఫోన్ పే నెంబర్ సార్, ఎవరన్నా సహాయం చేయాలనుకుంటే ఈ నెంబర్ కి ఫోన్ పే చేయండి సార్, ఇది ఒక పేద మెకానిక్ నంబర్ ఇతని దారులుంటే ఆ చిన్న పిల్లవాడికి సహాయం అందించబడుతుంది ఈ నంబర్ కి ఫోన్ పే చేసి మీ మానవత్వం చాటుకోండి అని బాధితులు వేడుకుంటున్నారు.

జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసే వరకు పోరాటం కొనసాగిస్తాం.

- వైసీపీ పాలనలో దాడులు, అక్రమ కేసులు పెరిగాయి. - జర్నలిస్టుల పై దాడులు చేయడం, అక్రమ కేసులు పెట్టడం సిగ్గు చేటు.

-జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలి. - ఏపీయూడబ్ల్యూజే రిలే నిరాహారదీక్షలకు పలువురు నేతలు మద్దతు.



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 25:

రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్ రాజ్యాంగ విలువలకు తూట్లు పొడుస్తున్నారని, జగన్ అరాచక పాలనకు అంతం పలికేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర రెడ్డి అన్నారు. జర్నలిస్టులపై దాడులను నిరసిస్తూ ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలకు శుక్రవారం బైరెడ్డి సంఘీభావం తెలిపారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ప్రకృతి వనరులు భవిష్యత్ తరాలకు లేకుండా వైఎస్ జగన్ ప్రభుత్వం దోచేస్తోందని, అది తప్పు అన్న ప్రతిపక్ష పార్టీలపైన, మీడియాపైన దాడులు, అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. మహానంది మండలంలో అటవీ భూములను వైసీపీ నాయకులు ఆక్రమిస్తే.. మహానంది మండల వార్త విలేకరి మధు వార్త రాస్తే ప్రభుత్వం భూములు కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోకుండా నిజాన్ని ప్రజల ముందుంచిన విలేకరి మధుపై ఎమ్మెల్యే, అధికారుల సమక్షంలో వైసీపీ నాయకులు దాడి చేయడం, మళ్లీ విలేకరిపైనే అక్రమ కేసు పెట్టడం జగన్ ప్రభుత్వ ఆరాచకాలకు నిలువెత్తు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తోందని, చట్టాలపై అవగాహన గానీ, గౌరవం గానీ లేదని, ఇసుక, మట్టి, అటవీ, ఖనిజ సంపదను కొందరు వైసీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు అడ్డగోలుగా దోచుకుంటున్నారని మండిపడ్డారు. ముఠాలుగా ఏర్పడి ప్రభుత్వం, ప్రయివేట్, అటవీ భూములు కబ్జా చేస్తున్నా రెవెన్యూ, అటవీ, పోలీస్ వ్యవస్థలు అడ్డుకోలేని పరిస్థితి ఉందని ఆందోళన వ్యకం చేశారు. ఈ వైసీపీ ప్రభుత్వం తప్పులను ఎత్తిచూపుతున్న ఈనాడు అధినేత రామోజీరావు పైనే అక్రమ కేసులతో భయపెట్టాలని చూడడాన్ని ఖండిస్తున్నామన్నారు. అడ్డగోలుగా అక్రమ సంపాదన చేసే వారికే అధికార, ప్రతిపక్ష పార్టీలలో ప్రజాప్రతినిధులుగా అవకాశం ఇస్తున్నారని, బాధ్యతగా ప్రజలకు సేవ చేసే వారికి అవకాశాలు కరువయ్యాయని, ప్రజలు మంచి రాజకీయ నాయకులను ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా ఎన్నుకున్నప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు వర్ధిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాత్రికేయులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. పాత్రికేయులకు రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామిచ్చారు. అక్రమ కేసులపై హైకోర్టును ఆశ్రయిస్తే న్యాయం చేకూరుతుందని సలహా ఇచ్చారు.

అక్రమ కేసులు ఎత్తివేసే వరకు ఆందోళనలు కొనసాగిస్తాం:

మహానంది వార్త రిపోర్టర్ మధు, రాజ్ న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ భాష్యం మధు పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసేవరకు ఆందోళనలు చేపడతామని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు కొండప్ప, ఏపీయూడబ్ల్యూజే కర్నూలు జిల్లా గౌరవ సలహాదారులు కృష్ణా రెడ్డి, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈ.ఎన్.రాజు, శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి అంజి, హెచ్ఎంటీవీ సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ హరికిషన్, వీడియో జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కిరణ్ హెచ్చరించారు. అటవీ భూములు అక్రమించారని వార్తలు రాస్తే ఎమ్మెల్యే సంస?ంలోనే రిపోర్టర్ పై దాడి చేయడం, ఎమ్మెల్యే కూడా వ్యతిరేఖంగా వార్తలు రాస్తే తన్నరా..? అని అనడం బాధాకరం అన్నారు. అంతటి తో ఆగకుండా దాడి చేసి, రిపోర్టర్స్ పైనే కౌంటర్ కేసులు నమోదు చేయించడం సిగ్గు చేటన్నారు. గతంలో ఎక్కడా కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదని, ఈ ప్రభుత్వంలోనే ఇలాంటి ఘటనలు చూస్తున్నామని చెప్పారు. అధికారులు తక్షణమే స్పందించి జర్నలిస్టుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

మీడియా ప్రతినిధుల పై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడే:

- భూమా కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ బీజేపీ ఇంచార్జ్జి

జర్నలిస్టుల పై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేస్తే తమ అక్రమాలు వెలుగులోకి రావని వైసీపీ నేతలు భావిస్తున్నట్లు ఉన్నారని, బంతిని ఎంత గట్టిగా కొడితే అంతే వేగంగా తిరిగి వస్తుంది అన్న సంగతి మరచి పోయారని ఆళ్లగడ్డ బీజేపీ ఇంచార్జ్జి భూమా కిషోర్ రెడ్డి అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి ఇలా ఎన్నో విషయాలు వెలుగులోకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న వ్యక్తులు జర్నలిస్టులు అన్నారు. ప్రజలకు, పాలకులకు మధ్య వారధులుగా ఉంటూ ప్రజాస్వామ్య పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్న వ్యక్తులు జర్నలిస్టులు అన్నారు. జర్నలిస్టుల పై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే అన్నారు. జర్నలిస్టులకు అండగా బీజేపీ ఉంటుందని హామీ ఇచ్చారు. అధికారులు తక్షణమే స్పందించి మహానంది జర్నలిస్టుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నాలుగవ రోజు రిలే దీక్షలో ఆళ్లగడ్డ నియోజకవర్గ పాత్రికేయులు కూర్చున్నారు. ఏపీయూడబ్ల్యూ రాష్ట్ర కమిటీ సభ్యులు ఖండే శ్యాంసుంధర్ లాల్, ప్రింట్ మీడియా జిల్లా గౌరవాధ్యక్షులు మారంరెడ్డి జనార్దన్ రెడ్డి, అధ్యక్షులు మధు, ఎల్రాానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు చలంబాబు, పలువురు సీనియర్ జర్నలిస్టులు పూలమాలలు వేసి దీక్షలు ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు